**నీలగిరి ఎక్స్‌ప్రెస్**
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

నడక నేర్పునమ్మ, నడత నేర్పును నాన్న
గురుతు నేర్పు మనకు గురువునెపుడు
మూడు మూర్తులోలె ముగ్గురు మనకును
భవితనిచ్చునట్టి భాగవతులు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి

**విలేకరులు కావలెను**
తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 142 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 19-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

# మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు

## రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

- బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- బీసీ రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సీఎం





**హైదరాబాద్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని -మిగతా 2 లో

# ప్రధానిని కలిసి శుభాన్షు శుక్లా..

## అభినందించిన మోదీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా తన అంతరిక్షయానం గురించి ప్రధానికి వివరించారు. మోదీ శుక్లాను ఆలింగనం చేసుకొని అభినందించారు. ఆయన సాధించిన విజయాన్ని ప్రశంసించారు. అనంతరం శుక్లా తన అంతరిక్ష ప్రయాణం, -మిగతా 2 లో

# ఇదో చెత్త సర్కార్

- ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, -మిగతా 2 లో



# అమీర్పేట్-మైత్రివనం వరద సమస్యలపై రంగంలోకి హైడ్రా కమిషనర్

- అమీర్పేట్-మైత్రి వనం వరద సమస్యలపై పరిశీలన
- కృష్ణకాంత్ పార్క్ చెరువులోకి వరద మళ్లింపు ప్రణాళిక
- సారథి స్టూడియో-మధుర నగర్ కాలువపై సమీక్ష
- శాశ్వత పరిష్కారానికి ట్రంక్ లైన్ ఏర్పాటు కసరత్తు

**హైదరాబాద్,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నగరంలో వరద సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం అమీర్పేట్, మైత్రి వనం పరిసర ప్రాంతాలను పర్యటించారు. మైత్రి వనం వద్ద వరద ఉధృతి తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యలపై ఆయన ఆధ్వర్యంలోనే పరిశీలనలు జరిపారు. ట్రంక్ లైన్ ఏర్పాటు చేయడం, తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. -మిగతా 2 లో

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

## దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన

- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర -మిగతా 2 లో



# పాకిస్థాన్ ఒక డంపర్ ట్రక్కు.. ఢీకొట్టిందంటే..

- భారత్ మెర్సిడెజ్ బెంజ్
- రెండు ఢీకొట్టుకుంటే ఏమవుతుందో మీరే ఊహించుకోండి
- పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ప్రేలాపనలు..!

**న్యూఢిల్లీ,** ఆపరేషన్ సిందూర్ తర్వాత పోయిన పరువును తిరిగి దక్కించుకునేందుకు పాకిస్థాన్ నేతలు, ఆర్మీ ఉన్నతాధికారులు నోటికొచ్చిన ప్రేలాపనలు చేస్తున్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తమ దేశాన్ని డంపర్ ట్రక్కు తో పోల్చాడు. భారత్‌ను మెర్సిడెజ్ బెంజ్ అన్నాడు. రెండు ఢీకొట్టుకుంటే ఏమవుతుందో మీరే ఊహించుకోండి అంటూ తలబిరుసు వ్యాఖ్యలు చేశాడు.మూడు నెలల క్రితం సౌదీ ప్రతినిధుల బృందం సమక్షంలో అసిమ మునీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ విషయాన్ని తాజాగా పాకిస్థాన్ ఇంటీరియర్ మినిస్టర్ మొహసిన్ నక్వీ వెల్లడించారు. ఆ సమయంలో మునీర్ మాటలు విని సౌదీ బృందం మౌనంగా ఉండిపోయిందని తెలిపారు. కాగా సౌదీకి చెందిన ఓ ప్రతినిధుల బృందం మే నెల మధ్యలో పాకిస్థాన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా వారు భారత్‌తో ఘర్షణ విషయంలో ఇస్లామాబాద్‌కు సలహా ఇచ్చే ప్రయత్నం -మిగతా 2 లో



# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

- వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి
- మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్,** అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. -మిగతా 2 లో



# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ..?

- బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి

**న్యూఢిల్లీ** వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది.అయితే, విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే విపక్ష కూటమి పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తమిళనాడుకు చెందని డీఎంకే పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డీఎంకే కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని -మిగతా 2 లో

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

- ఒంటరి బాలికను హత్య చేసిన దుండగులు




**హైదరాబాద్,** కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ-న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న -మిగతా 2 లో

# వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

## కేంద్రానికి సుప్రీంకోర్టు సూచన



**న్యూఢిల్లీ,** శిక్షణ సమయంలో దివ్యాంగులై కోలుకున్న క్యాడెట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం, భద్రతా దళాలు తమ స్పందన తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. వారిని డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలని చెప్పింది.వివిధ సైనిక సంస్థల్లోని క్యాడెట్ల పరిస్థితలను అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. వారికి మరణం, వైకల్యం వంటివి సంభవిస్తే బీమా రక్షణ -మిగతా 2 లో

# మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు. బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

తెలంగాణకు మూడు రోజులు రెయిన్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. భద్రాద్రి, మహబూబాబాద్ ,ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులు అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. సిద్దిపేట జిల్లాలోని గౌరారంలో రికార్డ్ స్థాయిలో 23.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సిద్ది పేటలోని ములుగులో 18.65 సెం.మీ మెదక్ లోని ఇస్లాంపూర్ లో 17.95, కామారెడ్డిలోని పిట్లం లో 17.5 , యాదాద్రి భువనగిరి లోని అడ్డగూడూరు లో 16.48 సంగారెడ్డిలోని కంగ్టి లో 16.9 సెంటీ-మీటర్ల అతి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి 16.4 , కామారెడ్డి 16 నిజామాబాద్ 13 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా 29 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ లోని హైదర్ నగర్ 4.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మల్కాజిగిరిలో 4.4, కూకట్ పల్లి 4.3 కాప్రా శేర్లింగంపల్లి 4.2 , కుత్బుల్లాపూర్, అల్వాల్,బీహెచ్ఇఎల్ , రామచంద్రపురం 4 సెం.మీ. నేరేడ మెట్, ఉప్పల్ మల్లాపూర్ గాజులరామారం, లింగంపల్లి, మౌలాలి , ముషీరాబాద్ ,సఫిల్గుడా షేక్ పేట,బంజారా హిల్స్ పటాన్ చెరు, చందానగర్, ఖైరతాబాద్ బోరబండ మూడు సెంటీ-మీటర్ల వర్ష పాతం నమోదయ్యింది.

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

(మొదటి తరువాయి)

వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని

# పరిశీలించండి

(మొదటి తరువాయి)

కల్పించే అంశాన్ని పరిశీలించాలని, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని కూడా పెంచాలని పేర్కొంది. గతంలో ఉన్నతస్థాయి సైనిక సంస్థలైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలిటరీ అకాడమీ లాంటి వాటిల్లో శిక్షణ పొందిన క్యాడెట్ల సమస్యలపై వచ్చిన మీడియా కథనం ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఆ మీడియా కథనం ప్రకారం.. 1985 నుంచి వైద్యపరమైన కారణాలతో 500 మంది క్యాడెట్లు విధులకు దూరమయ్యారు. వారికి వస్తున్న ఎక్స్‌గ్రేషియాకు, ఖర్చుపెడుతున్న వైద్య బిల్లులకు పొంతన లేదు. దాంతో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని విచారిస్తోంది.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి

# అభ్యర్థిగా తిరుచ్చి శివ..?

(మొదటి తరువాయి)

ఎన్‌డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నైజీరియాలో బోల్తా పడిన పడవ

## - 40మంది గల్లంతు



**నైజీరియా ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నైజీరియాలో జరిగిన పడవ ప్రమాదంలో 40 మందికి పైగా గల్లంతయ్యారని ఆ దేశ అత్యవసర సంస్థ తెలిపింది. ఆదివారం (ఆగస్టు 17) నైజీరియాలోని వాయువ్య సోకోటో రాష్ట్రంలోని ఒక ప్రసిద్ధ మార్కెట్‌కు 50 మందిని తీసుకెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ పడవ ప్రమాదంలో 40 మంది గల్లంతయ్యారని ఆ దేశ అత్యవసర సంస్థ తెలిపింది. ప్రమాదంలో పది మందిని రక్షించామని జాతీయ అత్యవసర నిర్వహణ సంస్థ అధిపతి జుబైదర్ ఉమర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్లో ఎక్స్ లో ఒక ప్రకటనలో తెలిపారు. గల్లంతైన వారి ఆచూకి కోసం స్థానిక అధికారులు, అత్యవసర రక్షణ దళంతో కలిసి గాలింపు చర్యల్లో పాల్గొంటున్నట్లు ఏజెన్సీ తెలిపింది. మూడు వారాల క్రితం, ఉత్తర-మధ్య నైజీరియాలోని నైజర్ రాష్ట్రంలో సుమారు 100 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడి కనీసం 13 మంది మరణించారు. అనేక మంది గల్లంతయ్యారు.

# ప్రధానిని కలిసి శుభాన్షు శుక్లా..

(మొదటి తరువాయి)

అనుభవాలను మోదీకి చెప్పారు. శుక్లా ఆదివారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇస్రో చీఫ్ వీ నారాయణన్ సహా పెద్ద సంఖ్యలో జనం శుభాన్షు శుక్లాకు స్వాగతం తెలిపేందుకు వచ్చారు. శుక్లా భార్య కామ్నా, కుమారుడు కియాష్ సైతం విమానాశ్రయానికి వచ్చారు. దాదాపు ఏడాది తర్వాత శుభాన్షు భారత్‌కు వచ్చాడు. ఐఎస్ఎస్‌ఐకు వెళ్లేందుకు అమెరికాలోనే దాదాపు ఏడాది పాటు శిక్షణ పొందాడు. ఆక్సియం-4 మిషన్‌కు బ్యాకప్‌గా ఎంపికైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ సైతం శుభాన్షుతో కలిసి స్వదేశానికి చేరుకున్నాడు. శుభాన్షు సోమవారం ప్రధానిని మోదీని కలువగా.. ఆ తర్వాత తన స్వస్థలం లక్నోకు వెళ్లనున్నారు. ఆగస్టు 22-23 తేదీల్లో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఢిల్లీకి చేరుకుంటారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ చేసింది. శుభాన్షు భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఈ చర్చను చేపట్టింది. లోక్‌సభలో జరగనున్న చర్చ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడారు 2047 నాటికి చంద్రుడిపై కాలుమోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. ఆక్సియం మిషన్‌ల భాగంగా శుక్లా జూన్ 235న ఫ్లోరిడా నుంచి బయలుదేరి.. జులై 15న భూమికి తిరిగి వచ్చాడు. మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోజ్ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ)లతో కలిసి 18 రోజుల పాటు ఐఎస్ఎస్‌లో గడిపారు. మిషన్‌లో శుభాన్షు 60కి పైగా ప్రయోగాలు, 20 ఔట్రీచ్ సెషన్‌లను నిర్వహించారు.

# ఇదో చెత్త సర్కార్

(మొదటి తరువాయి)

చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## పాకిస్థాన్ ఒక డంపర్ ట్రక్కు..

# ఢీకొట్టిందంటే..

చేశారు. దాంతో పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కలుగజేసుకుని.. 'భారత్ ఓ మెరుస్తున్న మెర్సిడెస్ బెంజ్ లాంటిది. కానీ మేం రాళ్లతో నిండిన డంపర్ ట్రక్కు లాంటి వాళ్లం. రెండూ ఢీకొంటే ఏమవుతుందో వూహించుకోండి' అని వ్యాఖానించాడు. అంటే ట్రక్కు ఢీకొంటే కారు నుజ్జునుజ్జు అవుతుంది అనే ఉద్దేశంలో మునీర్ ఈ ప్రేలాపన చేశాడు. ఆ సమయంలో సౌదీ ప్రతినిధుల బృందం మౌనంగా ఉండిపోయింది. ఈ విషయాన్ని లాహోర్‌లో జరిగిన ఓ సెమినార్‌లో పాక్ మంత్రి నఖ్వీ వెల్లడించారు. ఇదే మంత్రి ఆపరేషన్ సిందూర్ సమయంలో మాట్లాడుతూ.. ఒక్క భారత క్షిపణి కూడా తమ దేశ భూభాగాన్ని తాకలేదని పచ్చి అబద్ధం చెప్పారు. ఇదిలావుంటే ఇటీవల అమెరికాలోని టంపాలో జరిగిన ఓ ప్రైవేటు విందులో కూడా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ డంపర్ ట్రక్కు వ్యాఖ్యలు చేశాడు. అయితే మునీర్ సొంత దేశాన్ని డంపర్ ట్రక్కుతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో నవ్వుపాలయ్యాయి.

# అమీర్పేట్-మైత్రివనం వరద సమస్యలపై రంగంలోకి హైడ్రా కమిషనర్

(మొదటి తరువాయి)



ఈ సందర్భంగా కమిషనర్ జూబ్లీ హిల్స్, వెంకటగిరి, రహ్మత్ నగర్, యూసఫ్గూడ ప్రాంతాల నుండి కృష్ణకాంత్ పార్క్ మీదుగా పారే వరద కాలువను కూడా పరిశీలించారు. పైప్రాంతాల నుండి వచ్చే వరద నీటిని కృష్ణకాంత్ పార్క్లోని చెరువులోకి మళ్లిస్తే, కొంత మేరకు వరద ఉధృతిని నియంత్రించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే సారథి స్టూడియో నుండి మధుర నగర్ మీదుగా వచ్చే కాలువలో ఏర్పడుతున్న అడ్డంకులపై కూడా కమిషనర్ సమీక్షించారు. ఈ సమస్యను సమయానికి పరిష్కరిస్తే స్థానికులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని అధికారులు ఆయనకు వివరించారు. మొత్తం మీద నగరంలో వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో తక్షణ ఉపశమనానికి చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారంగా ట్రంక్ లైన్ ఏర్పాటు కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## 2025 ఆగస్టు 19, మంగళవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
ఏకాదశి: ఆగస్టు 18 ఉద. 05:28 - ఆగస్టు 19 రాత్రి 03:14 వరకు
ద్వాదశి: ఆగస్టు 19 రాత్రి 03:14 - ఆగస్టు 20 రాత్రి 01:12 వరకు
నక్షత్రం
మృగశిర: ఆగస్టు 18 సా. 09:22 - ఆగస్టు 19 సా. 06:48 వరకు
ఆర్ద్ర: ఆగస్టు 19 సా. 06:48 -ఆగస్టు 20 సా. 04:33 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:46
అమృతకాలం: మధ్యాహ్నం 12:56 - 2:26
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:56 - సాయంత్రం 5:28
యమగండం: ఉదయం 9:34 - 11:06
దుర్ముహూర్తం: ఉదయం 8:17 - 9:08 ، రాత్రి 10:48 - 11:39
వర్జ్యం: మధ్యాహ్నం 12:56 - 2:26

# షాద్ నగర్‌లో మహా కుంభ సంప్రోక్షణ ఉత్సవాలు

**శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి**





**షాద్ నగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్ద జానమ్మపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభ సంప్రోక్షణ, పవిత్ర ఉత్సవాలు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, పట్టణ ప్రముఖులు సోమవారం జరిగిన పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. నిత్య సేవాకాలం, వేదాది విన్నపాలు, సుదర్శన హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్ఠి వంటి విశేష ఆరాధనలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుల ప్రకారం, ఈ ఉత్సవాలు ఆగస్టు 15 నుంచి 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# "బహుజన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్"

**షాద్ నగర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘన నివాళులు**



**షాద్ నగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని షాద్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద గౌడ్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "గోల్కొండ, భువనగిరి కోటలను పరిపాలించిన ఏకైక బహుజన వీరుడు పాపన్న గౌడ్. జానపద గీతాల్లో నిత్యం అలరారే ప్రజాధీరుడు" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కట్ట వెంకటేష్ గౌడ్, వన్నాడా ప్రకాష్ గౌడ్, బాలరాజ్ గౌడ్, శ్రీహరి గౌడ్, అభిలాష్ గౌడ్, మధుసూదన్ గౌడ్, మాధువలు యాదవ్, జంగారి రవి, ఖదీర్ తదితర గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# "బహుజన ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్"

**ఆమనగల్లులో ఘనంగా జయంతి వేడుకలు**



**ఆమనగల్లు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజి గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. "పీడిత జనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహాయోధుడు పాపన్న గౌడ్. తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగ రవీందర్ గౌడ్, చుక్క నిరంజన్ గౌడ్, గజ్జ వెంకటయ్య గౌడ్, బాలకృష్ణ, యాదయ్య, సతీష్ గౌడ్, నరసింహ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# రైతు భాంధవుడికి ఘన నివాళులు

**ఎడ్మ కిష్టా రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా నేతల నివాళులు**



**అమనగల్లు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరెంటు కిష్టన్న గా ప్రజల మన్ననలు పొందిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టా రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా అమనగల్లు పట్టణ కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా. పత్య నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, వైస్ ప్రసిడెంట్ పూసల భాస్కర్, యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్సి సెల్ అధ్యక్షుడు లండం యాదయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, విటాయ్ పల్లి రమేష్, కుద్దుస్, మణిపాల్, మల్లేష్, రావుఫ్, వడ్డె జంగయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. నాయకుడిగా ప్రజల హక్కుల కోసం పోరాడిన కిష్టా రెడ్డి సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు.

# పాలకులను గడగడలాడించిన ధీరుడు

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



**షాద్ నగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. "నిరంకుశ పాలనకు ఎదిరించిన తొలి తెలుగు విప్లవ వీరుడు పాపన్న గౌడ్. బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు. ఆయన జయంతి ప్రతి ఒక్కరికీ పండుగ లాంటిదే" అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. "సామాజిక సమానత్వం, రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం" అని కొనియాడారు. ఈ సందర్భంగా నక్కల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జూపల్లి శంకర్, కాట్నా రవీందర్, ఎలికట్ట శ్రీనివాస్ రెడ్డి, పీర్లగూడెం రాజు గౌడ్, భానుచందర్ గౌడ్, బాగం మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్, కార్తీక్ గౌడ్, గోపాల్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు, యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు, జరిమానా

**-కొత్తపల్లిలో పట్టుబడి కోర్టు తీర్పు**






**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మద్యం సేవించి వాహనం నడిపిన నర్సిరామ్ (40), రాజస్థాన్ నివాసి కొత్తపల్లి పోలీసులకు పట్టుబడ్డాడు. కేసు విచారించిన సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు మూడు రోజుల జైలు శిక్ష, 10,000 జరిమానా విధించింది. తెలంగాణ మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం నేరం చేసినట్లు కోర్టు నిర్ధారించింది. కొత్తపల్లి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న గుజ్జు వెంకటేశ్వర్లు

**భరోసా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చత్తీస్గఢ్ బీజేపీ ఉపాధ్యక్షుడు గుజ్జు వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. "నిరుపేదలకు భోజనం పెట్టడం ఎంతో ఆనందంగా ఉంది. సేవా కార్యక్రమం నిర్వహించిన భరోసా సభ్యులకు అభినందనలు" అని పేర్కొన్నారు. అనంతరం సంస్థ తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అకెనపల్లి నాగరాజు, దొంతుల రామకృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, మల్యాల వేణుగోపాల్, తొర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# "కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి"

**ఆమనగల్లు ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిబిరం**




**ఆమనగల్లు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లయన్స్ క్లబ్, రామ్‌రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆసుపత్రి వైద్యులు డా. మైమునా బేగం ప్రారంభించి, "కళ్లు దానం చేసి చూపు ప్రసాదించండి. నేత్రదానంపై అవగాహన పెంచాలి" అని పిలుపునిచ్చారు. కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 56 మందికి పరీక్షలు నిర్వహించగా, 16 మందిని ఐఓఎల్ ఆపరేషన్ కోసం లయన్స్ ఐ హాస్పిటల్ తరలించారు. ఈ కార్యక్రమంలో బి. యాదయ్య, ఎంగలి బాలకృష్ణ, పాషా, రాములు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఘనంగా**



**మిర్యాలగూడ, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజుగా ఎదిగిన మొట్టమొదటి వీరుడు పాపన్న గౌడ్. ఛత్రపతి శివాజీలా మొగలాయులకు తెలంగాణలో ఎదురు తిరిగిన మహనీయుడు" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "చరిత్రలో సరైన గుర్తింపు రాకపోవడం బాధాకరం. భావితరాలకు ఆయన ఘనతను తెలియజేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మొలంగూర్ శివాలయంలో శ్రావణ సోమవారం శివారాధన

**నమక చమకంతో అభిషేకాలు, పత్రి పుష్పాలతో పూజలు**



**శంకరపట్నం, ఆగస్టు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా మొలంగూర్ శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై నమక చమకంతో పంచామృతాభిషేకం, పత్రి పుష్పాలతో పూజలు నిర్వహించారు. శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు మొక్కులు అప్పగించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

## ధూళికట్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



**ఎలిగేడు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని ధూళికట్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భూసారపు నరసయ్య, ఉపాధ్యక్షులు పూదరి వెంకటేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, రంగు శ్యామ్ గౌడ్, రంగు కొమురయ్య గౌడ్, పడాల నరేష్ గౌడ్, బత్తిని లక్ష్మణ్ గౌడ్, అమరగుని శ్రీనివాస్ తదితర సంఘ పెద్దలు, యువకులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

## ఎకరాకు ఒక బస్తా పంపిణీ: ఏవో ఉమాపతి




**ఎలిగేడు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు సహకార సంఘం కార్యాలయానికి యూరియా స్టాక్ వస్తుందనే సమాచారంతో రైతులు సోమవారం క్యూ లైన్‌లో బారులు తీరారు. ఈ సందర్భంగా 1320 యూరియా బస్తాలు అందగా, ప్రతి రైతుకు ఎకరాకు ఒక బస్తా పంపిణీ చేసినట్లు ఏవో ఉమాపతి తెలిపారు. 'యూరియా కొరతపై అపోహలు వద్దు. అవసరమట్టుకు స్టాక్ తెప్పించి పంపిణీ చేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ఆటపాటలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## సుల్తానాపూర్ జడ్పీ హైస్కూల్ 2012-13 బ్యాచ్ సమావేశం



**ఎలిగేడు, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుల్తానాపూర్ జడ్పీ హైస్కూల్ 2012-13 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ముద్రవేణి శేఖర్, జాతర నరేష్, శేఖర్, పవన్, శ్రీను, మహేష్, బాలు, శ్రీ పాల్, సమత, ప్రియాంక, శిరీష, ప్రణీత తదితర పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**ఆమనగల్లు, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి, బోనం కుండలను అలంకరించి, భవనం పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలే మల్లయ్య, చెన్నకేశవులు, ఏనుముల్ల రమేష్, దేవేందర్, యాదగిరి, వడ్డెమోని శివకుమార్, లండం శేఖర్, ప్రశాంత్, మహేష్ తదితర కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తపస్విని కిడ్స్ ప్లే స్కూల్‌లో నేతాజీ వర్ధంతి

-చిన్నారుల ముచ్చటైన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి
-ఆజాద్ హింద్ సైన్యం స్థాపనతో విప్లవోత్సాహం రగిలించారు నేతాజీ
-నేతాజీ జీవితం యువతకు మార్గదర్శకం
- ప్రధానోపాధ్యాయులు




**వనపర్తి,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో తపస్విని కిడ్స్ ప్లే స్కూల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రీ ప్రైమరీ తరగతి చిన్నారులు నేతాజీ వీరత, త్యాగాలను ముచ్చటగా వివరించి అందరినీ అలరించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరంలో విప్లవ స్ఫూర్తిని రగిలించిన మహానుభావుడని పేర్కొన్నారు. గాంధీజీ అహింసా సిద్ధాంతం ఒక వైపు ఉంటే, మరోవైపు నేతాజీ సైనిక దృక్పథంతో యువతను సమరరంగంలోకి దింపారని చెప్పారు. బ్రిటిష్ విధానాలకు వ్యతిరేకంగా ఆయన స్థాపించిన 'ఆజాద్ హింద్ ఆర్మీ'లో వేలాది మంది యువత పాల్గొన్నారని గుర్తు చేశారు. "మీరు రక్తం చిందించండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న నేతాజీ నినాదం ఆ కాలంలో దేశవ్యాప్తంగా యువతలో జ్వాలలు రగిలించిందని, ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు వరలక్ష్మి, స్వప్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి

## - ఆగస్టు 22న



**వనపర్తి,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి వేడుకలు ఆగస్టు 22న వనపర్తి రెడ్డి సేవా సమితి కళ్యాణమంటపంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వృత్తి విద్యా కోర్సులు (బి.టెక్, ఎంబిబిఎస్ బీడీఎస్ , ఏజి బిస్సీ, యు జి , పీజీ తదితర) చదువుతున్న విద్యార్థి - విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేయనున్నామని చెప్పారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులను, ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించనున్నట్లు తెలిపారు. రెడ్డి సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాల కోసం 9440930418 నంబరును సంప్రదించాలని సూచించారు.

# పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## -కలెక్టరేట్‌లో ఘనంగా 375వ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. "కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన పాపన్న ఆశయాలు సామాజిక సమానత్వానికి మార్గదర్శకం" అని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ, గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.
అనంతరం అలుగునూర్ వంతెన వద్ద విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

# ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ

## యాచారంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



**యాచారం, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని బేడ బుడిగ జంగాల కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాల స్థిర యంత్ర ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కాలనీ వాసులతో కలిసి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, సపావట్ కిషన్, దేరంగుల కృష్ణ, కడమంచి యాదమ్మ, గుండ్లపల్లి మురళి, కడమంచి రాజు, ఆనరాశి శ్రీనివాస్, కడమంచి శివ, మిరియాల రమేష్, మోతె మహేష్ తదితర గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# "బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న"

## టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్



**మండల కేంద్రం, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు, రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'పాపన్న గౌడ్ మూడు వందల సంవత్సరాల క్రితమే బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డీసీసీ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బీక్యానాయక్, యాట నర్సింహ, సుధాకర్ గౌడ్, రామకృష్ణ, యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, రమేశ్ గౌడ్, గణేశ్ గౌడ్, శ్రీరాములు, తిరుమలేశ్, శేఖర్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రాసిన లేఖకు సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి...



**హైదరాబాద్, ఆగస్టు 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాసిన లేఖకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం గురించి ఎంపీ రవిచంద్ర ఈనెల 7వతేదీన సంబంధిత శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాశారు. ఈ క్రాసింగ్ కారణంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి రామకృష్ణాపురంకు చెందిన పలువురు ప్రముఖులు ఇటీవల ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం ఇవ్వగా, ఈ విషయమై ఆయన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాయడం జరిగింది. దీనికి మంత్రి వెంటనే స్పందించి రవిచంద్రకు లేఖ ద్వారా బదులిచ్చారు. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మించాలనే అంశం తన శాఖ పరిశీలనలో ఉందని, అధికారులకు తగు ఆదేశాలివ్వడం జరిగిందని ఎంపీ రవిచంద్రకు రాసిన లేఖలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. దీంతో, రామకృష్ణాపురం, దాని పరిసర గ్రామాల ప్రజలు తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.

## గౌడ సంఘంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి జయంతి....



**అంబర్ పేట్, ఆగస్టు 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జన్మదినోత్సవాని పురస్కరించి భారతీయ జనతా పార్టీ బాగ్ అంబర్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పి.నాగరాజు చారి ఆధ్వర్యంలో గౌడా సంఘం వద్ద ఉన్న విగ్రహము దగ్గర డివిజన్ లో ఉన్న ముఖ్యమైన నాయకులతో కలిసి సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎడెల్లి అజయ్ కుమార్, అచ్చిని రమేష్, చుక్క జగన్, కంచె చంద్రశేఖర్, దయాల్ వెంకటేష్, పి. వెంకటేష్, ఎన్. రోహిత్ గౌడ్, ఆర్. రామ్ రెడ్డి, ఈ.బాలకృష్ణ, ఈ.యోగేష్ గౌడ్, షరీఫ్ బాయ్, ఎస్. మధు, టి.సాయి ఠాకూర్, వి. రాఘవేందర్, కె. బాలకృష్ణ గౌడ్, అనిల్, కే. సాయి తదితరులు పాల్గొన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన వీరత్వాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బీసీ కాంగ్రెస్ సమావేశం...

హాజరైన మంత్రి పొన్నం, మేయర్ గద్వాల, కాంగ్రెస్ నేత ఉపేందర్ రెడ్డి...



**జూబ్లీహిల్స్,ఆగస్టు 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయ లతో హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత కె.ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. వి.నవీన్ యాదవ్. స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ శివసన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కే.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయ్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలించుకుందాం అని అన్నారు. అధిష్టానం పై తనకు గౌరవం ఉందని ఎంత మంది ఆశావహులు ఉన్న సర్వే ప్రకారం ఎవరికి టికెట్ ఇచ్చినా భారీ మెజారిటీతో గెలించుకుందాం అని అన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతి



**వెల్దండ, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 5వ వర్ధంతిని పురస్కరించుకుని వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన సేవలను స్మరించుకున్నారు.సభలో మాట్లాడిన మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి కిష్టారెడ్డి అహర్నిశలు శ్రమించారని, ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తేనే పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ జెడ్పిటిసి జంగయ్య, మాజీ ఎంపీటీసీలు జ్యోతి నిరంజన్, లింగం, హనుమంతు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, యువ నాయకులు జంగిలి ఆనంద్, డీలర్ బిక్షపతి, మాడుగుల శంకర్, సత్యం, జంగిలి ప్రవీణ్, రవికుమార్, గెలువయ్య, వెంకటయ్య, దశరథం, యాదగిరి, శ్రీనివాస్, శేఖర్, అశోక్, రాజు, శివరాజ్, సైదులు, అనిల్, లక్ష్మయ్య, జంగిలి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడికి ఘన నివాళి

–పాపన్న గౌడ్ సేవలను స్మరించాలి: మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా రేకుర్తి చౌరస్తా, అల్గునూర్ వంతెన వద్ద విగ్రహాలకు బీజేపీ నేతలు, గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన చక్రవర్తి. గోల్కొండ ఖిల్లాపై జెండా ఎగరేసిన వీరుడు. ఆయన చరిత్రను భావితరాలకు తెలియజేయాలి" అని మాజీ మేయర్ వై. సునీల్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుధగోని మాధవి, గుగ్గిళ్ళ శ్రీనివాస్, ఏదుల్ల రాజశేఖర్, ఉయ్యాల శ్రీనివాస్, బండారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న 375వ జయంతి



**యాదాద్రి,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం కలెకరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్పూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అధికారి నాగిరెడ్డి, బి సి వెల్ఫేర్ అధికారి సాహితీ, సంఘ నాయకులు, జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం
సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్
- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness


## దేశీ కుక్కపిల్లలు దత్తత



**హైదరాబాద్,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశీ కుక్క పిల్లలను దత్తత తీసుకున్నవారు వాటిని కుటుంబ సభ్యుల్లా ఆదరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ పిలుపునిచ్చారు. ఆదివారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో జలగం వెంగళరావు పార్కులో ఏర్పాటు చేసిన 'ఇండీ పప్పీ దత్తత మేళా'ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి ఆర్వి కర్ణన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం 'బి ఏ హీరో.. అడాప్ట్ డోంట్ షాప్' అనే నినాదంతో ఆకట్టుకుంది. డీ–వార్మ్ చేసిన, వ్యాక్సిన్ వేసిన, ఆరోగ్యంగా ఉన్న అందమైన 39 దేశీ కుక్కపిల్లలను ఈ మేళాలో ప్రదర్శించారు. కుక్కలంటే ఇష్టపడే ప్రేమికులు ఈ మేళాకు హాజరై ఆసక్తిగా తిలకించారు. తొలి దత్తతగా కూకట్‌పల్లికి చెందిన సీహెచ్ సాయికి ఒక కుక్కపిల్లను కమిషనర్ అందజేసి అభినందించారు. మేళాలో మొత్తం 24 కుక్క పిల్లలను డాగ్ లవర్స్ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశీ కుక్కపిల్లలను దత్తత తీసుకున్నవారు వాటిపై చూపుతున్న ప్రేమాభిమానాలు ప్రశంసనీయమన్నారు. కుటుంబ బంధాలను మరింత బలపరిచే ఈ ప్రయత్నాన్ని అందరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## బోడుప్పల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**హైదరాబాద్,ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సోమవారం బోడుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు.కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త, మాజీ కార్పొరేటర్లు దానగళ్ల యాదగిరి, సుమన్ నాయక్, చీరాల నర్సింహా, శ్రీధర్ గౌడ్, నత్తి మైసయ్య తదితరులు పాల్గొన్నారు. నేతలు పాపన్న గారి త్యాగ స్ఫూర్తితో కొత్త తరాలు దేశ భక్తి భావనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## వంగూరులో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి: మాజీ ఎమ్మెల్యేలు



**వంగూరు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్ పాల్గొని కార్యకర్తలకు ధైర్యం నింపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చారకొండ, వంగూరు మండలాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని నేతలు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింహా గౌడ్, పోకల మనోహర్, గణేష్ రావు, జూపల్లి భాస్కర్ రావు, వంగూరు మాజీ సర్పంచ్ ఎల్లగౌడ్, గున్న ప్రవీణ్ రెడ్డి, శివకుమార్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలనుపాకలో మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి,ఆగస్టు 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సోమవారం మార్నింగ్ వాక్ లో ప్రజలను కలిశారు.ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పురోగతి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఏళ్ల నాటి పురాతన చేదబావినీ తప్పుడు సర్వే నంబర్ తో ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ వినాశానికి యుద్ధాలే మూలం





**దేవరకొండ, ఆగస్టు 18. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
పాలస్తీన్ గాజా లో జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలకు సంఘీభావంగా దేవరకొండ పట్టణంలో జమీయత్ వులేమా ఏ హింద్ మరియు ఇస్లాహే ముఅస్రా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు..

ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద జరిగిన మానవహారంలో జమీయత్ నేత ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు శాంతిని కోలరుకోవాలని, యుద్ధాలు మానవాళికే ప్రమాదమని, 1,70,000 మంది ప్రజలు గాజా లో మృతి చెందారని, తిండి లేక అల్లాడారని పసిపిల్లలు సైతం మరణించారని, ప్రపంచ వినాశానికి యుద్ధాలు ఒక మూలమని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈ యుద్ధాలు ఆపాలని ఆ విధంగా ఐక్యరాజ్యసమితికి లేఖ పంపాలని భారతదేశ రాష్ట్రపతి కి ఈ నిరసన ద్వారా విన్నవించుకుంటున్నామని తెలిపారు. గాజాలో నివాసం లేక తిండి లేక లక్షలాదిమంది ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. తక్షణమే యుద్ధాలు ఆపి ప్రపంచ శాంతిని కోరుకోవాలని ఆ విధంగా అన్ని దేశాలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, తయ్యబ్ మౌలానా, సయ్యద్ మాజిద్ మౌలానా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి యూనూస్, ఎండి ఇలియాస్ పటేల్, మహమ్మద్ నజీర్ మౌలానా, ఖాజామొయినుద్దీన్, సిపిఎం నాయకులు నల్ల వెంకటయ్య, ఎం ఏ అంజత్, ఇల్యాస్ బాబా, మహమ్మద్ మునీర్, ఎండి అతిఖ్, ఉమెర్, సయ్యద్ మోయిన్, ఇస్మాయిల్, ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నల్లగొండ నిలువెత్తు నిదర్శనం






పాలస్తీనా సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న వేలాదిమంది

**నల్లగొండ, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న దాడులను ఖండిస్తూ నల్లగొండ పట్టణం మానవత్వానికి మద్దతు తెలిపింది. పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు సోమవారం నిర్వహించిన 'మార్చ్ ఫర్ హ్యూమానిటీ' ర్యాలీలో వేలాదిమంది పాల్గొన్నారు. కుల, మత, పార్టీ భేదాలు లేకుండా ప్రజలు పసికందుల వేషధారణ, ప్లకార్డులు చేతబట్టి 'సేవ్ గాజా' నినాదాలతో ర్యాలీ సాగించారు. కోమటిరెడ్డి ప్రతిక్ జూనియర్ కాలేజ్ నుంచి ఇక్బాల్ మినార్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ వరకు సాగిన ర్యాలీ ప్రపంచ శాంతికి జై కొట్టింది. ఈ సందర్భంగా ఉలేమాలు, మత పెద్దలు మాట్లాడుతూ, "పాలస్తీనా–ఇజ్రాయెల్ ఘర్షణలకు కారణాలు ఏవైనా కావచ్చు. కానీ చిన్నారుల మరణం, మహిళల బాధలు మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. "గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దాడులు మానవ హక్కుల ఉల్లంఘన. ఆసుపత్రులు, పాఠశాలలు ధ్వంసమయ్యాయి. 40 వేల మంది చనిపోయారు. 18,500 పసికందులు హత్యకు గురయ్యారు" అని వివరించారు. "అమెరికా అండతో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం. యుద్ధాన్ని తక్షణమే ఆపాలి. గాజాకు ఆహారం, మందులు, మానవతా సహాయం అందించాలి" అని డిమాండ్ చేశారు. ర్యాలీలో సిపిఎం, సిపిఐ, మాస్ లైన్, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల విద్యార్థులు, మైనారిటీ మహిళలు, యువకులు జాతీయ, పాలస్తీనా జెండాలతో పాల్గొన్నారు. ఇజ్రాయెల్ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు.

# కల్వకుర్తిలో ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతి



**కల్వకుర్తి, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 5వ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షహీద్, తాళ్ల సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోరటి శ్రీనివాసులు, మురళి, తర్నికల్ తండా బీఆర్ఎస్ అధ్యక్షుడు గుండ్య నాయక్, వర్కాల పరశురాములు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

–గౌడ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.



**దేవరకొండ,ఆగస్టు 18. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ మండలం తాటి కోలు గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా గౌడ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఆయనమాట్లాడుతూ సర్వాయి పాపన్న తొలి బహుజన చక్రవర్తి స్వాతంత్ర సమరయోధుడు బహుజనులందరినీ ఐక్యం చేసి రాజ్యాధికారం కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి అని ఆశయ సాధన కోసం, బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, వర్గాలన్నీ ఐక్యమై రాజ్యాధికారం కోసం పోరాడాలని కోరారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో చలమల్ల విజయ్, జూలూరు రేణు, పలస కాటన్ గౌడ్, ఏటెల్లి శ్రీశైలం ,కడ్తాల బాలస్వామి, ఎరుకల అశోక్ ,ఎరుకల రాములు, జూలూరు ఎల్లయ్య, మారుపాకుల లక్ష్మయ్య, పోలగోని రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో సర్దార్ పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు

–ఓయూ జెఎస్సీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్ నేతృత్వంలో కార్యక్రమం



**హుస్నాబాద్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని ఓయూ జెఎస్సీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, సబ్బండ కులాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ, "పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, బహుజనుల కోసం చేసిన పోరాటం యువతకు ఆదర్శం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వేల్పుల రాజు, గ్రామ గౌడ సంఘం నాయకులు పూదరి బిక్షపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బోర్డు చైర్మన్‌కు ఘన సన్మానం



**సంగారెడ్డి, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ కృష్ణదాస్ వ్యక్తిగత పనుల నిమిత్తం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా నాయకత్వం ఆయనకు స్వగృహంలో ఘన సన్మానం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటనరసింహ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పత్రీ రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు రాజు రాథోడ్, మండల అధ్యక్షులు ఆదిత్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

ఈనెల 23లోగా దరఖాస్తు చేయండి: ఏవో ఉమాపతి



ఏవో ఉమాపతి

**ఎలిగేడు, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలానికి రాయితీపై వివిధ వ్యవసాయ పనిముట్లు మంజూరయ్యాయని వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. అవసరం ఉన్న రైతులు ఈనెల 23లోగా ఎలిగేడు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని సూచించారు.

**మండలానికి మంజూరైన పనిముట్లు:**
బ్యాటరీ స్ప్రేయర్ – 104, రోటవేటర్ – 6, పవర్ టిల్లర్ –1, బ్రష్ కట్టర్ – 2, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ – 1, స్ట్రాబెలర్ – 1, తైవాన్ స్ప్రేయర్ – 21, కల్టివేటర్/కేజీ వీల్ – 6.

**దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:**
పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫామ్, ఫోటో, కుటుంబ వ్యవసాయ భూమి ధ్రువీకరణ పత్రం.
సన్న, చిన్నకారు రైతులు, మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఏవో ఉమాపతి తెలిపారు.

# రామ్ నరేష్ నగర్‌లో రోడ్డు పనులకు శ్రీకారం

కాలనీ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**హైదర్ నగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నం.1 లో భారీ వర్షాల కారణంగా నాల పూడిపోవడంతో నిత్యం నీరు నిలిచిపోతున్నదని కాలనీ వాసులు తెలిపారు. ఈ నేపథ్యంలో డిసాస్టర్ మేనేజ్మెంట్ సంస్థ (హైడ్రా) అధికారులతో కలిసి కాలనీని పరిశీలించిన డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల నుండి వచ్చిన వినతులు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని అత్యవసరంగా పనులు చేపడుతున్నాం. మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, సమస్య రహిత కాలనీలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు. "హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హైడ్రా సూపర్వైజర్ గురు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వర్ణరథం ప్రారంభోత్సవం

–ప్రారంభించిన ,ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.





**దేవరకొండ, ఆగస్టు 18. నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండపట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం నాడు ఎమ్మెల్యే బాలు నాయక్, హర్యానా తాజా మాజీ గవర్నర్ దత్తాత్రేయ తో కలిసి స్వర్ణరథం ప్రారంభించారు అనంతరం వాసవి మాత అమ్మవారిని దర్శించుకొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం మాడ వీధుల చుట్టూ తిరిగేందుకు ఏర్పాటు చేసిన స్వర్ణరథం అద్భుత శిలా కళా నైపుణ్యంతో అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, వైశ్యసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ప్రజల్లో అసంతృప్తి







## కాంగ్రెస్ పాలనపై గగ్గోలు

**వనపర్తి ఆగస్టు 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ ):**
వనపర్తి జిల్లా రాజకీయ సమీకరణాలు గత ఎన్నికల్లో ప్రత్యేకమైన మలుపు తిరిగాయి. చిన్నారెడ్డికి ఎదురైన చిక్కుల కారణంగా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తూడి మేఘారెడ్డికి టికెట్ ఇచ్చింది. అదే సమయంలో అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా గాలి వీయడంతో కాంగ్రెస్‌కు బలమైన అనుకూల వాతావరణం నెలకొంది, దాంతోపాటుగా నిరంజన్ రెడ్డి పైన అనేక నిందలు, ఆరోపణల ఫలితంగా, కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూల వాతావరణ నెలకొంది. మేఘారెడ్డి విజయంతో కాంగ్రెస్ స్థానికంగా బలపడింది.అంతేకాదు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఉన్న నిందలు కాంగ్రెస్‌కు పెద్ద తలనొప్పిగా కాకుండా ప్లస్ పాయింట్‌గా మారాయి. ఈ అంశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కాంగ్రెస్ స్థానికంగా ఆధిపత్యాన్ని సాధించగలిగింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం




అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయినా, పాలనలో అనేక లోపాలు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సరిగా జరగకపోవడం, పారిశుద్ధ్యం కుంటుపడడం, మౌలిక సదుపాయాలు మెరుగుపడకపోవడం ప్రజల్లో ఆవేదనను కలిగిస్తున్నాయి. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం, రైతు బంధు – రైతు భరోసా నిధులు సక్రమంగా అందకపోవడం వల్ల కౌలు రైతులు, చిన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో వ్యాపార రంగం, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పూర్తిగా కుంగిపోవడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. నిరుద్యోగ సమస్య పెరిగి యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అంశాన్ని వివాదాస్పదంగా మార్చడంతో పాలన గాడితప్పిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కఠిన పరీక్ష ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

### -కొత్త పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హితవు

**ఇల్లంతకుంట, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇల్లంతకుంట మండలంలోని అంతగిరి గ్రామంలో శ్రీ ముత్యాల పోచమ్మతల్లి ఆలయ అభివృద్ధి కోసం కొత్త పాలకవర్గం కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కోలపురి అంతగిరి ఆలయ కమిటీ చైర్మన్‌గా, గొట్టపర్తి ముత్యం, చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య, ఎల్కపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డి సభ్యులుగా ప్రమాణం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఈ ఆలయం మహిమగలది. చుట్టుపక్కల మండలాల



నుంచి భక్తులు వస్తుంటారు. వసతుల కల్పన, అభివృద్ధిపై పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలి" అని సూచించారు. గతంలో ముంపు, కమిటీ లేకపోవడం వంటి కారణాలతో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని, "ప్రభుత్వం మాత్రం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు."నిధుల సమీకరణ కోసం ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రిని కలిసి నివేదిస్తాం. కలెక్టర్ సహాయాన్ని కోరతాం. సభ్యులంతా కలిసికట్టుగా పని చేయాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు, తీర్థ ప్రసాదం, ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మారుతీరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, జువ్వాడి మన్మోహన్, ఆనంద్ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, తీగల పుష్పలత, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిరసనగండ్ల స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

### మర్రి జనార్దన్ రెడ్డికి బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం



**చారకొండ, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొనడానికి విచ్చేసిన అచ్చంపేట బీఆర్ఎస్ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చారకొండ మండల బీఆర్ఎస్ శ్రేణులు శాలువాతో సన్మానించి, నాయకుల ఆత్మీయతను చాటారు. అనంతరం శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రి జనార్దన్ రెడ్డి, జూపల్లి భాస్కరరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసమానతలేని విద్య అందించడంలో ప్రభుత్వాలు విఫలం

### పి.డి.ఎస్.యు రాష్ట్ర సమావేశంలో ఆగ్రహం



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృధ్వి, ప్రధాన కార్యదర్శి సాయిబోల అనిల్ మాట్లాడుతూ, "కుల, మత, ఆర్థిక అసమానతలేని విద్యను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి" అని ఆక్షేపించారు. "ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారు. 8600 కోట్ల స్కాలర్షిప్ పెండింగ్‌తో పేద విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.'విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలి" అని పిలుపునిచ్చారు.

## గొల్లకొండపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు

### పాపన్న సేవలను స్మరించుకోవాలి: బండి సంజయ్

**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ శివారులో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. "గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన పాపన్న, మొఘల్ పాలనకు ముచ్చెమటలు పట్టించిన వీరుడు. శివాజీతో



సమకాలీనుడైన పాపన్నకు చరిత్రలో సరైన స్థానం దక్కలేదు" అని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పర్శరాములు, బుర్ర పర్శరాములు, గణగోని సత్పన్న, పతంగి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ విద్యార్థినుల ప్రాజెక్టుకు కలెక్టర్ ప్రశంస

### గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అంశంపై అటల్ ల్యాబ్‌లో వినూత్న ప్రదర్శన



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినులు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అంశంపై రెస్పాండింగ్ డాల్ ప్రాజెక్టును అటల్ టింకరింగ్ ల్యాబ్లో రూపొందించారు. ఈ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముందు సోమవారం ప్రదర్శించగా, వాయిస్ రికార్డింగ్, డేటా నమోదు వంటి అంశాలపై మార్గదర్శనం చేశారు. "బాలురందరూ ఈ అంశంపై అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ప్రాజెక్టును రూపొందించిన వైష్ణవి, అనుశ్రీ, గైడ్ టీచర్లు కొండల్ రెడ్డి, ముక్తి ప్రసాద్, ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ను కలెక్టర్ ప్రశంసించారు.

## కొంగర బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**ఇబ్రహింపట్నం,ఆగస్టు18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బోనాల పండుగ సందర్భంగా ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్ లో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆదిభట్ల మాజీ ఉపసర్పంచ్, మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ పల్లె గోపాల్ గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

### కొమ్ముగుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: అనిల్ గౌడ్



**హుస్నాబాద్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ ప్రాంతంలోని కొమ్ముగుట్ట, పొట్లపల్లి గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్క అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ, "సర్దార్ పాపన్న చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాపన్న జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించింది. సచివాలయం ముందు విగ్రహ శంకుస్థాపన, కొమ్ముగుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసీ చైర్మన్ కందితిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్నరాజు, గౌడ సంఘం నాయకులు బొంగోని శ్రీనివాస్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, పూదరి వేణు గౌడ్, బాలయ్య, గట్టు రాములు గౌడ్, గడ్డం మల్లయ్య, మార్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి కి బోనాలు



**యాచారం ఆగస్టు18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనం చొప్పున నెత్తిన పెట్టుకొని గ్రామంలోని పుర వీధుల గుండా డప్పుచప్పుళ్ల నడుమ, పోతరాజుల విన్యాసాల, శివసత్తులు పూనకాలతో నెత్తిన బోనంతో మహిళలు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలు నైవేద్యంగా బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వారు గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులతో మహిళలు,యువతి, యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం



**గన్నేరువరం, ఆగస్టు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గుండ్లపల్లి–పోత్తూరు మధ్య చేపట్టనున్న రెండు వరసల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు.రహదారి పనుల కోసం నష్టపరిహారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా వ్యవసాయ భూముల్లో పంటలను తొలగిస్తూ పనులు కొనసాగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు, హైకోర్టులో కేసు కూడా వేశామని, కోర్టు మూడు వారాల్లో సమస్య పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.అయితే కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మాధపూర్, కాశింపేట రైతులు కలెక్టర్‌ను కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

### మానకొండూరులో బహుజన చక్రవర్తికి ఘన నివాళులు



**మానకొండూరు, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, "ఊరు కొడితే ఏమి ఫలం, పల్లె కొడితే ఏమి ఫలం కొడితే గోల్కొండనే కొట్టాలి" అంటూ సర్దార్ పాపన్న ధీరత్వాన్ని కొనియాడారు. "17వ శతాబ్దంలో దక్కన్ గడ్డపై తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాటయోధుడు పాపన్న గౌడ్. యువత రాజ్యాధికార దిశగా పోరాటం చేయాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం చర్ల బూత్కూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌడ నేతలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మల్యాల రాములు గౌడ్, ఏరూకొండ లక్ష్మయ్య గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, అరుకాల శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కత్తి తిరుపతి గౌడ్, దూలం తిరుపతి గౌడ్, కత్తి ప్రేమ్ గౌడ్, కత్తి నీలేష్ గౌడ్, దరిపెల్లి సంపత్, వాసన భానుచందర్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చర్లబూత్కూర్‌లో సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులు

### జయంతి వేడుకల్లో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొనడం

**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చర్లబూత్కూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహానికి సు.డా. చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



## అనుపురం విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

### లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**వేములవాడ, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా అనుపురం జెడ్పీ పాఠశాలలో లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్, అధ్యక్షుడు లయన్ ననువాల గిరిధర్ రావు, ప్రధానోపాధ్యాయులు గర్దాస్ విఠల్, బూక్య బన్నాజీ, లయన్ అజయ్ కుమార్, లయన్ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. "డిక్షనరీల సద్వినియోగంతో భాషా నైపుణ్యం పెరుగుతుంది" అని నేతలు సూచించారు.

## పాపన్న ఆశయాలతో బహుజనుల లక్ష్యం రాజ్యాధికారం కావాలి

### నగునూరులో ఘనంగా జయంతి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగునూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. 'పాపన్న ఆశయాలు బహుజనుల మేల్కొలుపు. రాజ్యాధికారమే వారి అంతిమ లక్ష్యం కావాలి" అని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, బండిపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యం.కే.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ, ఆగస్టు 18. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలోని యం.కే.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను సోమవారం నాడు ఎమ్మెల్యే బాలు నాయక్,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సకాలంలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ,నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 265 దరఖాస్తులు

### కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 265 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులను స్వీకరించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆన్లైన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వేగంగా స్పందించాలి అని సూచించారు. అనంతరం నిర్వహించిన అధికారుల సమావేశంలో వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను అవసరమైన శాఖలకు కేటాయిస్తామని, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంపై అవగాహన కల్పించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములపై అక్రమ లీజు

### సెయింట్ జార్జ్ స్కూల్ రోడ్డు కోసం 99 ఏళ్ల లీజు

**కరీంనగర్, ఆగస్టు 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీ సచ్చిదానంద స్వామి ట్రస్టు, వీరబ్రమ్మేంద్రస్వామి దేవాలయం, ప్రభుత్వ భూముల నుండి సెయింట్ జార్జ్ స్కూల్‌కు రోడ్డు కోసం 99 ఏళ్ల లీజు ఇవ్వడంపై ఏఐఎఫ్బీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "దేవాలయ భూములు రక్షించాలి. లీజు రద్దు చేయకపోతే స్కూల్ బస్సులు అడ్డుకుంటాం" అని జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరించారు. అక్రమ లీజుపై సమగ్ర విచారణ, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎల్లారెడ్డిపేటలో సన్ సోలార్ ఏజెన్సీ ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నంది నరేష్ ఆధ్వర్యంలో సన్ సోలార్ ఏజెన్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పొన్నాల తిరుపతిరెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, బుగ్గారెడ్డి, రేపాక రామచంద్రం, దాసరి గణేష్ సహా బీజేపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీలకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సవాల్

### ఎరువుల కొరతపై పార్లమెంట్‌లో చర్చకు డిమాండ్

**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రైతులకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తున్నారని, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు.
"తెలంగాణ ఎంపీలలో 50 శాతం బీజేపీ ఎంపీలే ఉన్నారు. అయితే 50 శాతం ఎరువులు సాధించగలరా?" అంటూ సవాల్ విసిరారు.ఎరువుల కొరతపై వాయిదా తీర్మానం ఇచ్చిన ఆయన, "ఆర్ఎఫ్సిఎల్ విషయంలో కేంద్రం ఉదాసీనంగా ఉంది. మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టుల్లో విజయవంతం చేసిందేమీ లేదు" అని విమర్శించారు.




## పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నం కలకలం

### ప్రజావాణి కార్యక్రమంలో యువకుడి పురుగుల మందు తాగేందుకు ప్రయత్నం



**పెద్దపల్లి, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కిష్టంపేటకు చెందిన సతీష్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో కలకలం రేగింది. తండ్రి ఉన్నత పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తూ పాము కాటుతో మృతి చెందగా, ఉద్యోగాన్ని తనకు ఇవ్వాలన్న విజ్ఞప్తికి స్పందన లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈ చర్యకు పాల్పడ్డాడు. అధికారులు వెంటనే ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకుని ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనతో కలెక్టరేట్‌లో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.

## కమాన్‌పూర్‌లో బీజేపీ నిరసన దీక్ష

### స్థానిక సమస్యల పరిష్కారం కోసం డిమాండ్

**కమాన్‌పూర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్ర బస్టాండ్ వద్ద బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై నిరసన దీక్ష నిర్వహించారు. డా. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, కరపత్రాలు, ప్లే కార్డులు ద్వారా సమస్యలు హైలైట్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము మాట్లాడుతూ, "పాలకులు మారినా అభివృద్ధి మాత్రం ఆగిపోయింది. కమాన్‌పూర్‌ను నియోజకవర్గంగా పునర్విభజించాలి" అని డిమాండ్ చేశారు. మెటల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, 30 పడకల ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్ బాబు నిధులు కేటాయించాలని కోరారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

రైతుల అవసరాలకు అనుగుణంగా కేటాయింపు: మంత్రి తుమ్మల





**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. "రైతులు ప్రస్తుత అవసరాల మేరకే యూరియా కొనుగోలు చేయాలి. పరిశ్రమలకు డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి" అని మంత్రి సూచించారు. 'ప్రభుత్వం ఇప్పటివరకు రైతు సంక్షేమానికి ?1.13 లక్షల కోట్లు ఖర్చు చేసింది" అని తెలిపారు.కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్న ఈ సమావేశంలో ఎరువుల నిల్వలు, విక్రయాలు క్లస్టర్ స్థాయిలో మానిటరింగ్ చేయాలని, ప్రైవేట్ డీలర్లపై నిఘా ఉంచాలని, నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్

టిడిపి సీనియర్ నేత గుండ్రెడ్డి



**యర్రగొండపాలెం.**
**ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అటు ఎన్టీ రామారావు పరిపాలను ఇటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనను జగన్ పరిపాలనను చూశానని వ్యక్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుండ్రెడ్డి అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా సుపరిపాలన మరియు సంపద సృష్టి రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ ని వివరిస్తూ మహిళ శక్తిని గౌరవించే మహాశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం బీసీలకు రక్షణ చట్టం అనేక పథకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారనన్నారు. అదేవిధంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏరీక్షన్ బాబు సారధ్యంలో ప్రతి పేద కుటుంబానికి, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ కష్టపడిన ప్రతి వారికి నేనున్నానని భరోసా కల్పిస్తూ కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి నియోజకవర్గంలో ముందుకు వెళు న్నారనన్నారు. అదేవిధంగా పాత గోళ్ళ విడిపి గ్రామపంచాయతీలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆదేశాలకు అనుగుణంగా నమ్మిన బంటుగా విధేయుడుగా అందరిని కలుపుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎ రీక్షణ బాబు నా బలం నా ధైర్యం అని మీడియాకు తెలియజేశారు.

# తుంగభద్ర కాలువలో జారిపడిన వ్యక్తి మృతి



**బాపట్ల జిల్లా ప్రతినిధి. ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తుంగభద్రలో జారిపడి యువకుడు గల్లంతైన ఘటన ఆదివారం ఉద యం దుండిపాలెం వద్ద జరిగింది. చుండూరు తహశీల్దార్ దేవరకొండ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం దుండి పాలేనికి చెందిన యడ్లపల్లి ప్రశాంత్ (20) ఇంటి సమీపంలో ఉన్న తుంగభద్ర కాలువలో కాళ్లు కడుక్కునే క్రమంలో కాలుజారి కాలవలో జారిపడిపోయాడని ఈ మేరకు కుటుంబ సభ్యులు మరియు స్థానికులు అధికారులకి తెలియజేయడంతో ఆచూకీ కోసం కాలువ వెంట వివిధ బృందాలు తనిఖీ చేపట్టినట్లు తహశీల్దార్ తెలిపారు. విషయం తెలుసుకున్న రేపల్లె ఆర్డీవోరామలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకుని తెనాలి, బాపట్ల అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఎస్ డి ఆర్ ఎఫ్ టీం తో ప్రశాంత్ ఆచూకీ కోసం ప్రత్యేకంగా టీమ్ను ఏర్పాటు చేసి కాలువ వెంట గాలింపు చేపట్టారు. సాయంత్రం వరకు ప్రశాంత్ ఆచూకీ లభించలేదని మరలా తిరిగి సోమవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టారు ఇందులో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు యువకుడి మృదేహం లభించినది అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

# మంథనిలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

-కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘన నివాళులు



**మంథని, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ, గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
"మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన వీరుడు పాపన్న" అని మాచిడి రవితేజ, అయిలి ప్రసాద్, కుడుదుల వెంకన్న తదితర నేతలు పేర్కొన్నారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు పాపన్న ఆశయాలతో బడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, గౌడ సంఘం నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవాలయ భూమి లీజు రద్దు చేయాలి

-ప్రైవేట్ విద్యాసంస్థలకు భూమి ఇవ్వడంపై వ్యతిరేకత



**హుస్నాబాద్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయానికి చెందిన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ విద్యాసంస్థలకు 99 ఏళ్ల లీజుకు ఇవ్వడంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "లీజును రద్దు చేసి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు లేదా దేవాలయ అవసరాలకు వినియోగించాలి. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం" అని జిల్లా అధ్యక్షులు కవంపల్లి అజయ్ తెలిపారు. కార్యక్రమంలో రాయి కంటి శ్రీనివాస్, వడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి

-కల్లుగీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



**హుస్నాబాద్, ఆగస్టు 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ గాంధీ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొగలాయిపై 12 మంది సైనికులతో పోరాటం ప్రారంభించి గోల్కొండ కోటను జయించిన పాపన్న, సామాన్యుల సంక్షేమానికి పన్నుల రద్దు చేశారు. ఆయన చరిత్రను లండన్ మ్యూజియంలో భద్రపరిచినట్లు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కమ్యూనిటీ హాల్, గీతా కార్మికుల కుటుంబాలకు 10 లక్షల సహాయం, వికలాంగులకు ఆర్థిక సాయం కోరారు. కార్యక్రమంలో పచ్చిమట్ల రవీందర్, గట్టు మల్లేశం, పూదరి రామస్వామి, తాళ్లపల్లి రాజయ్య, బండి శంకర్, కవ్వ వేణుగోపాల్ రెడ్డి, ఎనుగందుల శంకర్, ఎండి ఆయుబ్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో భూకబ్జాలపై కలెక్టర్ మౌనం

కలెక్టరేట్ ముట్టడికి బీజేపీ హెచ్చరిక



**సిరిసిల్ల, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "2000-3000 ఎకరాల భూములు బీఆర్ఎస్ అనుచరులు కబ్జా చేశారు. చిన్నవారిపై చర్యలు తీసుకుంటూ, పెద్దవారిని వదిలేస్తున్నారు" అని ఆరోపించారు. 410, 608 సర్వే నంబర్లలో భూకబ్జా, కొత్తచెరువు డీసీఎంహెచ్ఓ పరిధిలో అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. 'కలెక్టర్ వెంటనే వివరణ ఇవ్వాలి, లేకపోతే బీజేపీ కలెక్టరేట్ ముట్టడిస్తుంది" అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆడెపు రవీందర్, పొన్నాల తిరుపతిరెడ్డి, గజ బింకర్ చందు, దుమాల శ్రీకాంత్ తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# మట్టి గణపతికి ప్రోత్సాహం

కలెక్టర్, ట్రాఫిక్ ఏసిపి చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరణ





**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలన్న సందేశంతో లిగోడ పత్రిక (వాల్ పోస్టర్)లిను కలెక్టర్ పమేలా సత్పతి, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, బీజేపీ నేతలు బండి మల్లన్న యాదవ్, అసిరి తిరుపతి, పెద్ది లక్ష్మణ్, మెర్గ వేణి, శ్రీకాంత్, కాల్వల శ్రీకాంత్, గాలి పల్లి నారాయణ, మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా చలో హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమ పిలుపు



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఈనెల 25న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్న నేపథ్యంలో బీసీ యువజన సంఘం "చలో హైదరాబాద్" కార్యక్రమానికి పిలుపునిచ్చింది. జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు బీసీలంతా ఐక్యంగా పోరాడాలి" అని అన్నారు. "ప్రభుత్వం కేంద్రంపై నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తే సహించబోము" అని హెచ్చరించారు.కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్, కాటా వేణుగోపాల్, లింగంపల్లి శ్రీనివాస్, నరాల శ్రీకాంత్, జమాల్ సూరజ్, పొన్నం అశ్విత్ తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చర్లబూత్కూర్‌లో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరణ



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా చర్లబూత్కూర్ గ్రామంలో కౌండిన్య యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా "పాపన్న ఆశయాలు యువతకు స్ఫూర్తి. సామాజిక సమానత్వం కోసం ముందుకు సాగాలి" అని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నేతలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆకస్మికంగా పాఠశాల సందర్శించిన ఎం.ఈ.ఓ

-విద్యార్థుల అభ్యసన స్థాయిపై సమీక్ష



**కరీంనగర్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎంపీపీ ఎస్. నగునూర్ పాఠశాలను మండల విద్యాధికారి రవీందర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల లెర్నింగ్ అవుట్‌కమ్ స్థాయిని పరిశీలించి, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు 'విద్యార్థుల ప్రగతికి మరింత కృషి చేయాలి" అని సూచించారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. సీఆర్పీ అర్చన పాల్గొన్నారు.

# డిలీట్‌టైన ఓటర్ల పేర్లు వెల్లడించిన ఈసీ




**న్యూఢిల్లీ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ కింద 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అయితే ఆ 65 లక్షల మంది ఓటర్ల పేర్లను ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ ఓటర్ల జాబితాను రిలీజ్ చేశారు. ఆగస్టు 19వ తేదీలోగా డిలీట్ అయిన పేర్లను వెల్లడించాలని సుప్రీం ఆదేశించింది. ఆగస్టు 22వ తేదీలోగా ఆ నివేదికను కోర్టు ముందు సమర్పించాలని సుప్రీం పేర్కొన్నది. సవరించిన ఓటర్ల జాబితాలో.. ఆబ్‌సెంట్, షిఫ్ట్, డెడ్ ఓటర్లు ఉన్నారు. ఏఎస్డీ జాబితాను రోహతాస్, బెగుసురాయి, అర్వాల్ పోలింగ్ బూత్‌ల్లో ప్రదర్శించినట్లు బీహార్ సీఈఓ తెలిపారు.

# భారత్, పాక్‌లపై ఒక కన్నేసి వుంచాం

### అమెరికా విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు



**వాషింగ్టన్ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాల్పుల విరమణ ఏ సమయంలోనైనా విచ్ఛిన్నం కావడానికి అవకాశాలు వుంటాయని, అందువల్ల ప్రతిరోజూ భారత్, పాకిస్తాన్‌ల మధ్య, కంబోడియా, థాయిలాండ్‌ల మధ్య ఏం జరుగుతోందో ఒక కన్నేసి వుంచామని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో వ్యాఖ్యానించారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ యుద్ధం అనంతరం రష్యా, ఉక్రెయిన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణ గురించి తాము ఆలోచించడం లేదని, ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా యుద్ధం గురించి ప్రస్తావన రాకుండా శాంతి ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి పెట్టామని ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. గత శుక్రవారం పుతిన్‌తో సమావేశమైనప్పుడు ట్రంప్ భారత్, పాక్‌ల మధ్య యుద్ధం ఆపడం గురించి గంటల వ్యవధిలోనే చాలాసార్లు చెప్పారు.

# పాక్‌లో ఆకస్మిక వరదలు.. 350కి చేరిన మృతుల సంఖ్య



**ఇస్లామాబాద్: ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉత్తర పాకిస్థాన్ లో వానలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదల వల్ల ఖైబర్ ఫక్తునక్వా ప్రావిన్సులోని బునేర్ జిల్లాలో సుమారు 350 మంది మరణించారు. ఇంకా 200 మంది మిస్సింగ్‌లో ఉన్నారు. సోమవారం రెస్క్యూ ఆపరేషన్ స్తంభించింది. దేశవ్యాప్తంగా భీకరంగా వర్షాలు కురుస్తున్నాయి. దీని వల్ల అనేక నదుల్లో నీటి మట్టం పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడం వల్ల భారీ నష్టం జరిగింది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. రెస్క్యూ వర్కర్లకు వాలంటీర్లు సహకరిస్తున్నారు.ఉదయం మళ్లీ వర్షం కురవడంతో.. రిలీఫ్ ఆపరేషన్స్ నిలిపివేశారు. బునేర్ జిల్లాలో 12 గ్రామాలు పూర్తిగా కొట్టుకుపోయాయని, 219 మంది మృతదేహాలను రికవరీ చేశారు. బురద, రాళ్ల కింద డజన్ల సంఖ్యల మృతదేహాలు చిక్కుకున్నాయి. ఖైబర్ ఫక్తునక్వా ప్రావిన్సులో ఇంకా 200 మందికిపైగా ఆచూకీ లేరు. శుద్ధమైన నీరు, ఆహార కొరత ఉన్నట్లు ఓ వాలంటీరు పేర్కొన్నాడు. గత ఏడాదితో పోలిస్తే వర్షాకాలం 50 నుంచి 60 శాతం అధికంగా ఉన్నట్లు నేషనల్ డిజాస్టర్ ఏజెన్సీ తెలిపింది. 2022లో వచ్చిన వర్షాల వల్ల మూడో వంతు దేశం నీట మునిగింది. అప్పట్లో సుమారు 1700 మంది మరణించారు.

# గాజాలో ఆకలి మరణాలు 263



**న్యూఢిల్లీ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇజ్రాయిల్ దాడులకు వేలాది మంది చనిపోతే.. ఆకలికి తట్టుకోలేక వందలాది మంది చనిపోతున్నారు. గాజాలో తీవ్రమైన ఆకలికి తట్టుకోలేక 112 మంది చిన్నారులతో సహా 263 మంది చనిపోయారని ఆదివారం పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. గాజాకు వెళ్లే ఆహారాన్ని, నీటిని, మానవతా సహాయాన్ని ఇజ్రాయిల్ మే నెల నుంచే నిషేధించింది. దీంతో గాజాలోని ప్రజలు తిండిలేక అల్లాడుతున్నారు. తాగడానికి నీరులేక డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో చిన్నారులు చర్మాన్ని కప్పుకున్న ఎముకలా చూడులా.. అస్థిపంజరాల్లా వుంటున్నారు. అందుకే చిన్నారులు

# తొర్రూర్ లో బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ మహోత్సవం..









**ఇబ్రహీంపట్నం ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తొర్రూరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభతో బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ మహోత్సవం మరియు ఎల్లమ్మ దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. తమ సొంత గ్రామంలో జరుగుతున్న ఈ వేడుకలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మరియు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, శాస్త్రోక్త పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితులు ప్రత్యేకంగా సిద్ధం చేసిన బొడ్రాయికి మంత్రోచ్చారణల మధ్య వివిధ పూజలు నిర్వహించి, ఊరి నడిబొడ్డున ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్ఠకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠ విశేషంగా ఆకట్టుకుంది. పంచవాద్య నినాదాలు, యజ్ఞ యాగాలు, హారతులతో నిర్వహించిన ఈ మహోత్సవం భక్తి పరవశాన్ని కలిగించింది. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు గ్రామాల ఐక్యతకు ప్రతీక. ఇవి ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించి, సాంప్రదాయ విలువలను కాపాడటానికి దోహదం చేస్తాయ అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. బొడ్రాయి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మరియు మంగళవారం బోనాల ఉత్సవాలు జరుగుతాయి. అని మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఈమహోత్సవంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

# అప్హెలియన్ ఫినామినాన్‌పై తప్పుడు ప్రచారం




**హైదరాబాద్, ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సామాజిక మాధ్యమాల్లో "ఆగస్టు 22 వరకు వాతావరణం అసాధారణంగా చల్లగా ఉంటుంది అప్హెలియన్ ఫినామినాన్ కారణంగా ఆరోగ్య సమస్యలు రావచ్చు" అనే సందేశం హల్చల్ చేస్తోంది. అయితే నిపుణులు దీన్ని పూర్తిగా అసత్యం అని కొట్టిపారేస్తున్నారు. భూమి–సూర్య దూరంలో మార్పు సహజం. భూమి కక్ష్య అండాకారంగా ఉండటంతో ప్రతి సంవత్సరం ఒకసారి భూమి సూర్యునికి అత్యంత దూరంగా చేరుతుంది. ఆ స్థితినే అప్హెలియన్ అంటారు. ఇది ప్రతీ ఏటా జూలై 4 ప్రాంతంలో ఒకరోజు మాత్రమే సంభవిస్తుంది. ఈ సందర్భంలో భూమి సూర్యుని నుండి సుమారు 152 మిలియన్ కి.మీ. దూరంలో ఉంటుంది. సాధారణ దూరం సుమారు 147 మిలియన్ కి.మీ. కాబట్టి, దూరం పెరగడం కేవలం 3 శాతం మాత్రమే. సోషల్ మీడియాలో చెప్పినట్లు "90 మిలియన్ కి.మీ. నుంచి 152 మిలియన్ కి.మీ. దూరం పెరిగింది 66 శాతం పెరిగింది" అనే వాదన తప్పు. అలాగే "అప్హెలియన్ కారణంగా భూమిపై చల్లని వాతావరణం నెలకొంటుంది, ఆరోగ్య సమస్యలు వస్తాయి" అన్నది కూడా తప్పుదారి పట్టించే ప్రచారం. వాతావరణ మార్పులకు అసలు కారణం భూమి అక్షం వంగి ఉండడమే, కానీ సూర్య–భూముల మధ్య దూరం కాదు. నాసా సహా ఖగోళ శాస్త్రవేత్తలు పలు సార్లు స్పష్టం చేశారు ـ అప్హెలియన్ అనేది సహజ ఖగోళ స్థితి మాత్రమే, మన వాతావరణం లేదా ఆరోగ్యంపై ఎలాంటి ప్రత్యేక ప్రభావం చూపదు.

# ఐఇడి పేలి జవాన్ మృతి

### -ముగ్గురికి తీవ్ర గాయాలు





**రాయ్‌పూర్ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భోపాల్‌పట్నం పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని ఉల్లూర్ సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలడంతో ఓ జవాన్ ప్రాణం కోల్పోయారు. ముగ్గురు డిఆర్‌జి సైనికులు తీవ్రంగా గాయపడ్డారని జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. మరణించిన డిఆర్‌జి జవాన్ దినేష్‌నాగ్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. బస్తర్ ఐజి సుందర్‌రాజ్, పోలీసు అధికారి కమ్లోచన్ కశ్యప్, పోలీసు అధికారులు నివాళి అర్పించారు. జవాన్ కుటుంబాన్ని ఓదార్చారు. అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. గాయపడిన జవాన్లకు చికిత్స కొనసాగుతోంది.

# డిసెంబరు 28న మయన్మార్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం!

**యాంగాన్ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మయన్మార్‌లో ఎన్నికల ప్రక్రియ డిసెంబరు 28న ప్రారంభమవుతుందని జుంటా సోమవారం ప్రకటించింది. దేశంలో అంతర్యుద్ధం జరుగుతూ చాలాభాగం ఆర్మీ నియంత్రణలో కూడా లేకుండా పోతోంది. అటువంటి సమయంలో ఈ ఎన్నికల గురించి మాట్లాడడాన్ని ఒక నాటకంగా అంతర్జాతీయ పర్యవేక్షకులు పరిగణిస్తున్నారు. సైనిక పాలన కొనసాగించడానికి ఇదొక ఎత్తుగడ అని వ్యాఖ్యానిస్తున్నారు. బహుళ పార్టీ ప్రజాతంత్ర సాధారణ ఎన్నికల తొలి దశ డిసెంబరు 28 ఆదివారం ప్రారంభమవుతుందని మయన్మార్ యూనియన్ ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఆ రెండిటిపై ఆశలు వదులుకో..!

### యుద్ధాన్ని ఆపాలా? వద్దా? అనేది నీ చేతుల్లోనే ఉంది..



**న్యూఢిల్లీ ఆగస్టు 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్వేత సౌధంలో సమావేశానికి ముందే ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకిచ్చాడు. రష్యాతో శాంతి ఒప్పందం చేసుకుంటే యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు నాటో తరహా భద్రతను కల్పించేందుకు సుముఖంగా ఉన్నాయనే వార్తల్ని తోసిపుచ్చారు ట్రంప్. తన ప్రత్యేక రాయబరి స్టీవ్ విట్కోఫ్ ప్రకటించిన కాసేపటికే అమెరికా అధ్యక్షుడు బాంబ్ పేల్చారు.నాటో సభ్యత్వం, క్రిమియా.. ఈ రెండిటిపై ఆశలు వదిలేసుకోవాలని జెలెన్‌స్కీకి ట్రంప్ సందేశం పంపారు. అంతేకాదు రష్యాతో యుద్ధాన్ని ఆపాలా? కొనసాగించాలా? అనేది నీ చేతుల్లోనే ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి.. అమెరికా ప్రెసిడెంట్ తేల్చి చెప్పారు.ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలచుకుంటే రష్యాతో యుద్ధాన్ని వెంటనే నిలిపివేయవచ్చు. ఒకవేళ ఆయన యుద్ధాన్ని కొనసాగించాలనుకుంటే అదే విధంగా చేయవచ్చు. అయితే.. యుద్ధం ఎలా మొదలైందో ఓసారి గుర్తు చేసుకోవాలి. అంతేకాదు 12 ఏళ్ల క్రితం అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా అప్పగించిన క్రిమియాను ఉక్రెయిన్ దక్కించుకోదు. అలానే నాటో సభ్యత్వంపై కూడా ఆ దేశం ఆశలు వదులుకోవాలి. ఎందుకంటే కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు' అని ట్రంప్ ట్వీట్‌లో పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో వైట్‌హౌస్‌లో సోమవారం పెద్ద సమావేశం జరుగనుంది. యూరోపియన్ దేశాలకు చెందిన పలువురు నాయకులు ఈ భేటీకి హాజరు కానున్నారు. వాళ్లందరికీ ఆతిథ్యం ఇవ్వడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నా అని ట్రంప్ వెల్లడించారు.